# NSS Special Camp Organized at six nearby Villages

# Day 3

తేది: 04.03.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రత్యేక క్యాంపుల్లో భాగంగా మూడవ రోజు బుధవారం కార్యక్రమాలను కొనసాగించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, యూనిట్ – 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎస్. చిన్నరెడ్డయ్య ఆధ్వర్యంలో యామగానిపల్లెలో, యూనిట్–2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. గోపాల్ ఆధ్వర్యంలో కుప్పిగానిపల్లె గ్రామంలో, యూనిట్–3, యూనిట్–4 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. శ్రీప్రియ ఆధ్వర్యంలో కనమనపల్లె గ్రామంలో, యూనిట్–5 ప్రోగ్రామ్ ఆపీసర్ డా. ఎమ్. సి. కేశవమూర్తి ఆధ్వర్యంలో అగరం గ్రామంలో, యూనిట్–6 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. మెర్సీజ్యోతి ఆధ్వర్యంలో జ్యోగిండ్ల గ్రామంలో ప్రత్యేక క్యాంపులను కొనసాగించారు.

మూడవ రోజు ప్రత్యేక క్యాంపులో భాగంగా గ్రామాల్లోని రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు పండిస్తున్న పంటలపై ఆరా తీశారు. ప్రస్తుతం వేసవి సందర్భంగా పండించే పంటలు, నీటి కొరత వంటి వాటిపై అడిగి తెలుసుకున్నారు. రైతులు, గ్రామస్థులకు చెట్ల పెంపకం గురించి అవగాహన కల్పించారు. చెట్లను సంరక్షించుకోవడం వలన, పచ్చదనంగా ఉంచుకోవడం వలన వర్షాలు అధికంగా కురిసే అవకాశాలు మెండుగా ఉంటుందని సూచించారు. అనవసరంగా చెట్లను నరకడం, పచ్చదనాన్ని హరించడం చేయకూడదని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం, వాటిని పరిరక్షించుకోవడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నాటిన వివిధ మొక్కలకు చుట్టూ పాదులు వేసి నీటిని పట్టించారు. గ్రామస్థులు ప్రతిరోజూ మొక్కలకు నీరు పోసి అవి పెద్దవి అయ్యేంత వరకు కాపాడుకోవాలని కోరారు. అదేవిధంగా మహిళా సమాఖ్య సభ్యులతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు సమావేశాన్ని నిర్వహించి గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, పచ్చదనంపై అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సచివాలయాలు, గ్రామ వీధులు, పాఠశాలల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు, పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని కొనసాగించారు.

వారం రోజుల పాటు జరిగే ఈ ప్రత్యేక క్యాంపులో ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎస్. చిన్నరెడ్డెయ్య తెలిపారు.


ATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, Chittoor Dist., AP
SPECIAL CAMP
NSS UNIT - II
Dr.S.Chinna Reddaiah
V.Gopal


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP




NATIONAL SERVICE SCHE
DRAVIDIAN UNIVERSI
SPECIAL CAMP
NSS UNIT - V
NSS Coordinator
Programme Officer Unit-V
Dr.M.C.Kesava Murty


UNIT - V






NATIONAL SERVICE SC
DRAVIDIAN UNIVERS
SPECIAL CAMP
NSS UNIT - IV




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY


NSS UNIT - I


NATIONAL SERVICE SCHEME


Shot on realme 2 Pro


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY


NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
SPECIAL CAMP
NSS UNIT - VI
NSS Co-ordinator
Dr.S.Chinna Reddaiah




NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517426, Chittoor Dist., AP
SPECIAL CAMP
NSS UNIT - I
Programme Officer Unit-I
Dr.S.Chinna Reddaiah
NSS Co-ordinator
Dr.S.Chinna Reddaiah